జ్యోతి
www.jyothidaily.com
08 May 2025
JYOTHI UTTARANDRA

అభినందనలు తెలియజేశారు.

# మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం

**టెక్కలి జ్యోతి న్యూస్:**

టెక్కలిలోని ఆదిత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ( ఐతమ్ ) లో ఐతమ్ ఈగుల్ ఏర్పాటును పురస్కరించుకొని, ఐతమ్ ఎన్.ఎస్.ఎస్. మరియు ఎన్.సి.సి. యూనిట్ల సహకారంతో మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. నేటితరం చదువుకుంటున్న విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ జీవితాన్ని చేజేతులా నాశనం చేసుకుంటున్నారు, ప్రస్తుతం సమాజంలో ఎక్కువ మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు మాదకద్రవ్యాలకి బానిసలు అవుతున్నట్టు నివేదికలు చెబుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఈగుల్ పోస్టర్ విడుదల చేయడమైంది. ఈ వేడుకకు రాష్ట్ర స్థాయి ఈగుల్ అధికారులు ఉదయ్, మరియు రామచంద్ర రావు ముఖ్య అతిథులుగా హాజరై, విద్యార్థులను మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కలిగిస్తూ చక్కటి ప్రేరణనిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏ.ఎస్. శ్రీనివాసరావు, డీన్ డా. శాంతికుమార్, అసోసియేట్ డీన్ డా. ఎ. లక్ష్మణరావు,





ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ మారుతి, బిఎస్ అండ్ హెచ్ విభాగాధిపతి డా. ఎం. రమణయ్య, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో మాదకద్రవ్యాల పట్ల విరక్తిని కలిగించి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పునాదిగా నిలిచింది అని పాల్గొన్న విద్యార్థులు చెప్పడం కొసమెరుపు.

10:28 78%
paper.sakshi.com 4

సాక్షి

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఈగల్ ప్రతినిధులు

టెక్కలి: మాదక ద్రవ్యాల వినియోగంతో జీవితాలను దుర్భరం చేసుకోవద్దని ఈగల్ విభాగానికి చెందిన అధికారులు ఉదయ్, రామచంద్రరావు అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్ప్రయోజనాలపై టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఈగల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్ శాంతికుమార్, ఎ.లక్ష్మణరావు, ఎన్ఎస్ఎస్ అధికారి మారుతి, బీఎస్ అండ్ హెచ్ విభాగాధిపతి ఎం.రమ

కార్యాలయ సిబ్బంది వసంత కుమారి, బీవీఎస్ రాంబాబుతో పాటు

# యోగాతో మానసిక ప్రశాంతత...ఐతం విద్యార్థులతో యోగా

జర్నలిస్ట్ పవర్ న్యూస్ టెక్కలి: యోగాతో మానసిక ప్రశాంతత ఉంటుందని యోగా గురువు గేదెల చంద్రశేఖర రావు అన్నారు శనివారం జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం మరియు యోగాంధ్ర సందర్భంగా ఐతం ఇంజినీరింగ్ కళాశాలలో, ఎన్‌సిసి మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ల సమన్వయంతో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం %ఒ% యోగాంధ్ర కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెయ్యి మంది కి పైగా విద్యార్థులు కళాశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. యోగా గురువులు జగాది రామకృష్ణ, మద్ది రామకృష్ణ, శాసనపురి విశ్వరూపం వారి బృందం హాజరై, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వివిధ యోగాసనాల ప్రాముఖ్యతను వివరిస్తూ దాని ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా. ఏ.ఎస్. శ్రీనివాసరావు, డీన్ డా. డి. విష్ణుమూర్తి , చీఫ్ వార్డెన్ డా. ఎం. జయమన్మధరావు, వార్డెన్ ఎ దశరథ,ఎస్టేట్ మేనేజర్ పిరియా. రమేష్, ఎన్‌సిసి ఎ ఎన్ ఒ మురళీమోహన్, ఫిజికల్ డైరెక్టర్ ఎస్ లక్ష్మణరావు,




ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ ఎస్.వి. మారుతి ప్రసాద్, వివిధ విభాగాధిపతులు, డీన్లు, బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వక్తలు యోగా ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా శరీర ఆరోగ్యాన్ని, మానసిక ప్రశాంతతను సాధించవచ్చని తెలియజేశారు.

జ్యోతి
www.jyothidaily.com
22 Jun 2025
Jyothi

# ఐతమ్‌లో 1000 మందివిద్యార్థులతో ఘనంగా యోగా దినోత్సవం




**టెక్కలి జ్యోతి న్యూస్**

టెక్కలి లోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం, యోగాంధ్ర సందర్భంగా శనివారం, ఐతం ఇంజినీరింగ్ కళాశాలలో, ఎన్‌సిసి మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ల సమన్వయంతో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం, యోగాంధ్ర కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 1000 మంది విద్యార్థులుకు పైగా కళాశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణం లోని సాయికృష్ణ యోగా సెంటర్ నుండి ప్రముఖ యోగా గురువులు గేదెల చంద్రశేఖర్, బగాది రామకృష్ణ, మద్ది రామకృష్ణ, శాసనపురి విశ్వరూపం మరియూ వారి బృందం హాజరై, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వివిధ యోగాసనాల ప్రాముఖ్యతను వివరిస్తూ దాని ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా. ఏ.ఎస్. శ్రీనివాసరావు, డీన్ డా. డి. విష్ణుమూర్తి , చీఫ్ వార్డెన్ డా. ఎం. జయమన్మధరావు, వార్డెన్ ఎ దశరథ, ఎస్టేట్ మేనేజర్ పిరియా. రమేష్, ఎన్‌సిసి ఎ ఎన్ ఒ మురళీమోహన్, ఫిజికల్ డైరెక్టర్ ఎస్ లక్ష్మణరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ ఎస్.వి. మారుతి ప్రసాద్, వివిధ విభాగాధిపతులు, డీన్లు, బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు యోగా ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా శరీర ఆరోగ్యాన్ని, మానసిక ప్రశాంతతను సాధించవచ్చని తెలియజేశారు.

విశాలాంధ్ర

# యోగాతో ప్రశాంతతను సంపాదించవచ్చు

**- ఐతమ్‌లో 1000 మంది విద్యార్థులతో ఘనంగా యోగా...**

**- ఐతమ్ ప్రిన్సిపాల్ డా. ఏఎస్. శ్రీనివాసరావు**




**విశాలాంధ్ర-టెక్కలి:** ప్రతిరోజు యోగా చేయడం వలన ప్రశాంతత వాతావరణం సంపాదించుకోవచ్చని ఐతమ్ ప్రిన్సిపాల్ డా. ఏఎస్. శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండలంలోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం మరియు యోగాంధ్ర కార్యక్రమాన్ని శనివారం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఎన్‌సిసి మరియు ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ల సమన్వయంతో స్వచ్ఛందంగా 1000 మంది విద్యార్థులుకు పైగా కళాశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నట్లు శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం యోగా చేయడం ద్వారా శారీరక మానసిక ఆరోగ్య పరిస్థితి మెరుగుపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ యోగ ఒక భాగంగా అలవాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం సాయికృష్ణ యోగా సెంటర్ నుండి ప్రముఖ యోగా గురువులు గేదెల చంద్రశేఖర్, బగాది రామకృష్ణ, మద్ది రామకృష్ణ, శాసనపురి విశ్వరూపం మరియూ వారి బృందం హాజరై, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వివిధ యోగాసనాల ప్రాముఖ్యతను వివరిస్తూ దాని ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీన్ డా.డి. విష్ణుమూర్తి, చీఫ్ వార్డెన్ డా.ఎం. జయమన్మధరావు, వార్డెన్ ఎ దశరథ,ఎస్టేట్ మేనేజర్ పిరియా. రమేష్, ఎన్‌సిసి ఎఎన్‌ఓ మురళీమోహన్, ఫిజికల్ డైరెక్టర్ ఎస్ లక్ష్మణరావు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్.వి. మారుతి ప్రసాద్, వివిధ విభాగాధిపతులు, డీన్లు, బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

Date: 22/06/2025, Edition: 100(Srikakulam), Page: 2
Source : https://epaper.visalaandhra.com/

# నూతన ఆవిష్కరణపై దృష్టి సారించాలి




విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాల వేస్తున్న డైరెక్టర్ నాగేశ్వరరావు

**టెక్కలి:** ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని కేఎంవీ, హైదరాబాద్ ప్రాజెక్ట్ వైస్‌ప్రెసిడెంట్ హరేరామ్ పెందుర్తి అన్నారు. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఆదివారం ఇంజనీర్ల దినోత్సవాన్ని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించారు. మోక్షగుండం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ప్రాక్టికల్ నాలెడ్జ్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఉద్యానం నీటి ప్రాజెక్ట్ డీఈ దుప్పల ఆశాలత, కళాశాల డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు, కన్వీనర్ దినకర్, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

టెక్కలి: మండలం కేంద్రంలో స్థానిక ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐతమ్ చైర్మన్ డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు, కార్యదర్శి ఎల్ఎల్ నాయుడు,క ోశాధికారి టంకాల నాగరాజు, డైరెక్టర్ ప్రొఫెసర్ వివి నాగేశ్వరరావు లు డాక్టర్ రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె సోమేశ్వరరావు మాట్లాడుతూ అధ్యాపక బృందమంతా సర్వేపల్లిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అధ్యాపకునిగా మాత్రమే కాక రాజకీయంగా అనేక హోదాల్లో భాద్యతలు నిర్వహించి బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించారన్నారు. బోధన నైపుణ్యతలను నిరంతరం పెంచుకొని విద్యార్థుల హృదయాలను గెలిచిన వారే ఉత్తమ బోధకులుగా గుర్తింపు



పొందుతారన్నారు. ఈ సందర్భంగా 2023 - 2024 విద్యాసంవత్సరంలో పిహెచ్ లు పూర్తి చేసిన అధ్యాపకులుకు సత్కరించారు. వివిధ అంశాల్లో పరిశోధనలు చేసిన అధ్యాపకులకు ప్రోత్సాహక నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ డాక్టర్ ఏఎస్



నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
శుక్రవారం
6-9-2024
పేజీలు 11
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం


# ఐతమ్ లో ఘనంగా డాక్టర్ సర్వేపల్లి జయంతి

<u>టెక్కలి, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:</u>

ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుక ఘనంగా జరిగింది. ఐతమ్ చైర్మన్ డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు, కార్యదర్శి ఎల్. ఎల్. నాయుడు, కోశాధికారి టంకాల నాగరాజు, డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావులు డాక్టర్ రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.సోమేశ్వరరావు మాట్లాడుతూ అధ్యాపక బృందమంతా సర్వేపల్లిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అధ్యాపకునిగా మాత్రమే కాక రాజకీయంగా అనేక హోదాల్లో భాధ్యతలు నిర్వహించి బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించార న్నారు. బోధన నైపుణ్యతలను నిరంతరం పెంచుకొని విద్యార్థుల హృదయాలను గెలిచిన వారే ఉత్తమ బోధకులుగా గుర్తింపు పొందుతారన్నారు. ఆదర్శ అధ్యాపకుల వల్ల మాత్రమే విద్యాసంస్థలకు, సమాజానికి మేలు కలుగుతుందన్నారు. భోదనలో నైపుణ్యతలను పెంచుకో నుటకు నిరంతరం యాజమాన్యం అధ్యాపకులకు అండదండగా ఉంటుందన్నారు. అగ్రగామి ఇంజినీరింగ్ కళాశాలల్లో ఒకటిగా దేశ వ్యాప్తంగా ఐతమ్ స్థాయిని పెంచుటకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని కళాశాల కార్యదర్శి ఎల్. ఎల్. నాయుడు, కోశాధికారి టంకాల నాగరాజులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా 2023 2024 విద్యాసంవత్సరంలో పిహెచ్ లు పూర్తి చేసిన అధ్యాపకులు సత్కరించారు. వివిధ అంశాల్లో పరిశోధనలు చేసిన అధ్యాపకులకు ప్రోత్సాహక నగదు బహువ ుతిని అందజేశారు.ఈ కార్యక్రమములో ప్రిన్సిపా ల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, ఆరన్డీ డీన్ డాక్టర్ డి.శ్రీరాములు, పలువురు డీన్లు, అసోసియేట్ డీన్లు, హెచ్డిలు, అసిస్టెంట్ హెచ్వోడిలు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# సాక్షి



టెక్కలి: ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో రాధాకృష్ణన్ చిత్రపటానికి

నివాళులు అర్పిస్తున్న చైర్మన్ డాక్టర్ కె.సోమేశ్వరరావు

06/09/2024 | Srikakulam(Tekkali) | Page : 11
Source : https://epaper.sakshi.com/

సాక్షి

# రక్తదానంపై సామాజిక చైతన్యం అవసరం

- టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి

**టెక్కలి:** అత్యవసర సమయాల్లో ఎంతగానో ఉపయోగపడే రక్తం కోసం ప్రతిఒక్కరూ రక్తదానం చేసే విధంగా సామాజిక చైతన్యం కలిగి ఉండాలని టెక్కలి ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి అన్నారు. ఎన్‌సీసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో రెడ్‌క్రాస్ సౌజన్యంతో శనివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్యతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. రక్తదానం కోసం యువత మరింత చైతన్యవంతం కావాలని కోరారు. శిబిరంలో 160 యూనిట్ల రక్తం సేకరించారు. కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, రెడ్‌క్రాస్ ప్రతినిధి చైతన్యకుమార్, వైద్య సిబ్బంది సునీత, వంశిక, ఎన్‌సీసీ అధికారి టి.మురళీమోహన్, అధ్యాపకులు డి.విష్ణుమూర్తి, ఆర్.శాంతికుమార్, ఎం.జయమన్మథరావు, బి.బలరాం, ఎస్టేట్ మేనేజర్ పిరియా రమేష్‌కుమార్ పాల్గొన్నారు.



రక్తదాన శిబిరాన్ని సందర్శించిన ఆర్డీవో కృష్ణమూర్తి

01/12/2024 | Srikakulam(Tekkali) | Page : 9
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

# యువతలో సామాజిక బాధ్యత పెరగాలి



రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఆర్డీవో కృష్ణమూర్తి

టెక్కలి, న్యూస్‌టుడే: యువతలో సామాజిక బాధ్యత పెరగాలని టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి అన్నారు. టెక్కలి సమీపంలోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్‌సీసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన సందర్శించారు. 160 మంది విద్యార్థులు శిబిరంలో రక్తదానం చేశారు. కళాశాల డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. కళాశాలలో ఏఐ మిషన్ లెర్నింగ్ విభాగానికి చెందిన అధ్యాపకులు ఎంవీబీ చంద్రశేఖర్, ప్రదీప్‌కుమార్ మహాపాత్రో, దశరథ, కేవీ చంద్రశేఖర్ రచించిన 'ఆపరేటింగ్ సిస్టమ్స్' పుస్తకాన్ని శనివారం ఆవిష్కరించారు.

# సాక్షి

## రక్తదానంపై అవగాహన కల్పించాలి



రక్తదానం చేస్తున్న విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్య ప్రతినిధులు

టెక్కలి: స్వచ్ఛంద రక్తదానంపై మరింత అవగాహన కల్పించే విధంగా విద్యార్థులు కృషి చేయాలని టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు అన్నారు. కళాశాలలో రెడ్‌క్రాస్ సౌజన్యంతో శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో భాగంగా 160 యూనిట్లు రక్తాన్ని సేకరించారు. విద్యార్థులంతా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదాతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జాతీయ అవార్డు గ్రహీత పి.చైతన్య, కళాశాల కార్యదర్శి టి.నాగరాజు, ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్ డి.విష్ణుమూర్తి, ఎన్ఎస్ఎస్ పీవో బి.బలరాం, వైద్యులు కె.శ్రీనివాస్, జ్యోత్స్నరాణి పాల్గొన్నారు.

23/03/2024 | Srikakulam(Tekkali) | Page : 3
Source : https://epaper.sakshi.com/



రక్తదానం చేస్తున్న విద్యార్థిని

## 'ఐతమ్'లో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం మెగా ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇండియన్ రెడ్‌క్రాస్, జి.జిమోన్, ఐతమ్ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 160 యూనిట్లు రక్తాన్ని సేకరించారు. ఈ శిబిరంలో కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు, కార్యదర్శి ఎల్.ఎల్.నాయుడు, కోశాధికారి టంకాల నాగరాజు, ప్రిన్సిపాల్ డా.ఎ.ఎస్. శ్రీనివాసరావు, డా.డి.విష్ణుమూర్తి, రెడ్‌క్రాస్ ప్రతినిధి పెంకి చైతన్య, వైద్యులు కె.శ్రీనివాస్, జ్యోత్స్న పాల్గొన్నారు.

# ఆంధ్రజ్యోతి 5 శ్రీకాకుళం

జిల్లా వార్తలు

## ఐతమ్‌లో రక్తదాన శిబిరం

టెక్కలి: ఐతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం రెడ్‌క్రాస్, జీజీహెచ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. రెడ్‌క్రాస్ వైద్యులు కె.శ్రీనివాస్, జ్యోత్స్న, రాణి పాల్గొని విద్యార్థుల నుంచి రక్తం సేకరించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నాగేశ్వరరావు, కార్యదర్శి ఎల్ ఎల్ నాయుడు, కోశాధికారి టంకాల నాగరాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు, డీన్ విష్ణుమూర్తి, ఎన్ఎస్ఎస్ పీవో బలరాం తదితరులు పాల్గొన్నారు.



టెక్కలి రూరల్ : అవగాహన కల్పిస్తున్న డిటి, గణాంకాధికారి

## ఓటు వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి– టెక్కలి రూరల్

టెక్కలి ఐతమ్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఓటు హక్కు వినియోగంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల డిటి వాన శంకరరావు, టెక్కలి డివిజినల్ గణంకాధికారి పిసి నందాలు పాల్గొని మాట్లాడారు. 18 ఏళ్లు పూర్తయిన వారు ఎలా ఓటును నమోదు చేసుకోవాలి, ఓటు హక్కును ఇవిఎంల ద్వారా వినియోగించుకొనే విధానంపై ప్రత్యక్షంగా యంత్రాలను చూపించి అవగాహన కల్పించారు. అనంతరం ఓటు హక్కు వినియోగంపై ర్యాలీ నిర్వహించి యువతను చైతన్య పరిచారు. కార్యక్రమంలో డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్ డాక్టర్ డి.విష్ణుమూర్తి, ఎన్.ఎస్.ఎస్ పిఒ డాక్టర్ బి.బలరాం, విద్యార్థులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ నూరుల్ కమర్

# భారత ప్రజాస్వామ్యం భేష్


ప్రజాశక్తి– టెక్కలి రూరల్

ప్రజాస్వామ్యం అమలవుతున్న ప్రపంచ దేశాలన్నింటిలో భారత్‌లో అమలవుతున్న ప్రజాస్వామ్యం భేషుగ్గా ఉందని టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ అన్నారు. మంగళవారం ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించే జిల్లాస్థాయి మాక్ యూత్ పార్లమెంట్ సమావేశ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ వంటి దేశాల్లో సొతంత్ర్యం వచ్చిన ఎన్నోఏళ్ళకు గాని మహిళలకు ఓటుహక్కు కల్పించలేదని, మన దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే మహిళలకు ఓటుహక్కు కల్పించారన్నారు. నేడు మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు విద్య, వైద్యం, సాంకేతికత, నెట్వర్కింగ్ వంటి సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. నేరస్తులు రాజకీయాల్లోకి రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రజలందరిపైనా ఉందని, ప్రతిఒక్కరూ ఆలోచించి విధిగా ఓటు వేయాలన్నారు. నెహ్రూయువ కేంద్రం జిల్లా అధికారి వెంకట్ ఉజ్వల్ మాట్లాడుతూ చదువుతో పాటు నైపుణ్యత వంటి అంశాల్లో యువత శ్రద్ధచూపాలన్నారు. ప్రతిఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకొనేందుకు ఈ మాక్ పార్లమెంట్ తరహా సమావేశాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సెట్ సిఇఒ ప్రసాదరావు, జిల్లా టూరిజం అధికారి నారాయణరావు, నెహ్రూ యువకేంద్రం గణాంకాధికారి శ్రీనివాసరావు, ఐతమ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, నెహ్రూ యువకేంద్రం సభ్యులు, అసోసియేట్ ప్రొఫెసర్ రాజేష్ పాల్గొన్నారు.

## ఐతమ్‌లో అమర వీరుల దినోత్సవం

(నిజంన్యూస్, టెక్కలి)

టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు



జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ భారత మాత దాస్య శృంఖలాల విముక్తికోసం స్వాతంత్ర్య సంగ్రామంలో ఎందరో తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు. ఆ త్యాగమూర్తుల జ్ఞాపకార్థం బాపూజీ వర్థంతైన జనవరి 30న అమరవీరుల దినోత్సవంగా దేశం యావత్తు జరుపుకుంటుందని వివరించారు. మహాత్ముల ప్రాణత్యాగాలను యువత నిరంతరం స్మరించుకోవాలని డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, అసొసియేట్ డీన డాక్టర్ ఎం.జయమన్మథరావు, డిప్లొమో డిప్యూటీ డైరెక్టర్ బి.ఎస్.శ్రీనివాసరావు, ఎన్ ఎస్ ఎస్ పిఒ డాక్టర్ బి.బలరాం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

## ఐతమ్‌లో భక్తిశ్రద్ధలతో అమరవీరుల దినోత్సవం




**టెక్కలి-విజయనేత్ర:** టెక్కలి ఆదిత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజనీరింగ్ కళాశాల, ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం అమరవీరుల దినోత్సవం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భారత మాత దాస్య శృంఖలాల విముక్తి కోసం స్వతంత్ర సంగ్రామములో ఎందరో తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు. త్యాగమూర్తుల జ్ఞాపకార్థం బాపూజీ వర్ధంతి అయిన జనవరి 30 తేదీన అమరవీరుల దినోత్సవం గా దేశం యావత్తు జరుపుకుంటుందని వివరించారు. మహాత్ముని ప్రాణ త్యాగాలను యువత స్మరించుకోవాలని ప్రొఫెసర్ బి. బి. నాగేశ్వరరావు కోరారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ వి.వి నాగేశ్వరరావు, అసోసియేట్ డిఎన్ డాక్టర్ ఎం జయ మన్మధరావు, డిప్లమా డిప్యూటీ డైరెక్టర్ బి.ఎన్. శ్రీనివాసరావు, ఎన్. ఎస్. ఎస్. పి ఓ. బి. బలరాం, ఆధ్యాపకులు , విద్యార్థుల పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

epaper.eenadu.net

**ఐతమ్ విద్యార్థులకు రక్తపరీక్షలు.... టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే:** టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులు 1,100మందికి ఇండియన్ రెడ్‌క్రాస్, ఐతమ్ ఎన్.ఎస్.ఎస్. విభాగాల ఆధ్వర్యంలో శనివారం రక్తపరీక్షలు నిర్వహించారు. 'వన్ మిలియన్ బ్లడ్‌గ్రూప్' నినాదంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ పరీక్షలు చేసినట్లు కళాశాల డైరెక్టర్ నాగేశ్వరరావు తెలిపారు. ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, రెడ్‌క్రాస్ ప్రతినిధి పెంకి చైతన్యకుమార్, కె.సత్యనారాయణ, ఎన్.ఎస్.ఎస్. పీవో బి.బలరాం పాల్గొన్నారు.

Date : 19/11/2023 EditionName : ANDHRA PRADESH( SRIKAKULAM ) PageNo :



రక్తపరీక్షలను నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

## 'ఐతమ్' విద్యార్థులకు రక్తపరీక్షలు

**ప్రజాశక్తి– టెక్కలి రూరల్**

టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన 1100 మంది మొదటి ఏడాది బిటెక్ విద్యార్థులకు ఇండియన్ రెడ్‌క్రాస్ శ్రీకాకుళం, ఐతమ్ ఎన్ఎస్ఎస్ విభాగాలు శనివారం సంయుక్తంగా 'ఒన్ మిలియన్, బ్లడ్ గ్రూప్' నినాదంతో నిర్వహించిన రక్తపరీక్షలు కలెక్టర్ ఆదేశాల మేరకు జరిపినట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు తెలిపారు. ప్రతీ ఏడాది విద్యార్థులకు యోగా, వ్యక్తిత్వ వికాసం, రోడ్డు భద్రత, సైబర్ నేరాల నివారణ, విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై నిపుణులతో అక్టోబర్ 30 నుంచి నవంబర్ 18వరకు ఐటి, సిఎస్ఎం, సిఎ, సిఎస్ఇ గ్రూపులకు చెందిన 700 మందికి అవగాహన కల్పించామన్నారు. ఈ సదస్సుల్లో ఎస్ఐ రామకృష్ణ, ఎంవిఐ డి.సంజీవరావు, యోగాచార్యులు, గేదెల చంద్రశేఖర్, అగ్నిమాపక అధికారులు, రెడ్‌క్రాస్ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారని డైరెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు పెంకి చైతన్యకుమార్, కె.సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ పిఒ డాక్టర్ బి.బలరాం పాల్గొన్నారు.

2



అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రామకృష్ణ

## క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం

**టెక్కలి రూరల్:** చట్ట వ్యతిరేక, అనైతిక చర్యలకు పాల్పడి బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని ఎస్ఐ రామకృష్ణ అన్నారు. టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ సేవా విభాగం ఆధ్వర్యాన మంగళవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రమశిక్షణతో, అకుంఠిత దీక్షతో ప్రణాళికాబద్ధంగా చదివిన జీవితంలో మంచి స్థాయిల్లో స్థిరపడాలన్నారు. ఉన్నత ఆశయాలు కలిగిన మహాత్ముల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఒ డాక్టర్ బి.బలరాం, ఎన్ఎస్ఎస్ విభాగాల కో–ఆర్డినేటర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజా సదు, ఎంపి సదు వాయిందుకు త్వరలో సభలు మంజూరు చేస సిస్టర్ శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఐతమ్‌లో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ర్యాలీ

**వ్యాసరచన వక్తృత పోటీల..విజేతలకు ధ్రువపత్రాలు అందజేసిన డైరెక్టర్ వి.వి నాగేశ్వరరావు**






(శ్రీకారం న్యూస్ టెక్కలి ) ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం అధ్వర్యంలో వాలంటీర్లు చే చైతన్య ర్యాలీ నిర్వహించి, స్వచ్ఛత సేవ అనే అంశంపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించినట్టు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి నాగేశ్వరరావు మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. జాతీయ ఎన్ ఎస్ ఎస్ డే సందర్భంగా ఆది, సోమవారాల్లో పలు విద్యార్థులకు ఎన్ ఎస్ ఎస్ పై అవగాహన కల్పిస్తూ వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేత విద్యార్థులకు ధృవపత్రాలను ఆయన అందించారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ టి నాగ శేషు, ప్రిన్సిపాల్ డైరెక్టర్ ఏ ఎస్ శ్రీనివాసరావు, డి.యన్ డాక్టర్ విష్ణుమూర్తి, ఎన్ఎస్ఎస్ పి ఓ డాక్టర్ బి బలరాం, ఎన్ సి సి అధికారి టి మురళి మోహన్, కోఆర్డినేటర్లు విద్యార్థులు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

---

**సాక్షి**

## యువతకు సామాజిక స్పృహ అవసరం




ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

టెక్కలి: యువత సామాజిక స్పృహ కలిగి ఉండాలని టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు అన్నారు. జాతీయ సేవా పథకం దినోత్సవం సందర్భంగా మంగళవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ టి.నాగేశు, ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్ డి.విష్ణుమూర్తి, ఎన్ఎస్ఎస్ పీఓ బి.బలరాం, ఎన్‌సీసీ అధికారి టి.మురళీ మోహన్, విద్యార్థులకు పాల్గొన్నారు.

27/09/2023 | Srikakulam(Tekkali) | Page : 3
Source : https://epaper.sakshi.com/

---

**ప్రజాశక్తి**




ర్యాలీ నిర్వహిస్తున్న ఐతమ్ కళాశాల విద్యార్థులు

## 'ఐతమ్' ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యాన వాలంటీర్లు మంగళవారం చైతన్య ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛతాహీ సేవా అంశాలపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించినట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు తెలిపారు. జాతీయ ఎన్ఎస్ఎస్ డే సందర్భంగా ఆది, సోమవారాల్లో విద్యార్థులకు ఎన్ఎస్ఎస్‌పై అవగాహన కల్పిస్తూ వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమాల్లో సొసైటీ డైరెక్టర్ టి.నాగశేషు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్ డాక్టర్ డి.విష్ణుమూర్తి, ఎన్ఎస్ఎస్ పిఒ డాక్టర్ బి.బలరాం, ఎన్సిసి ఆఫీషర్ టి.మురళీమోహన్, ఎన్ఎస్ఎస్ తరగతి కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

Date: 2023-09-27, Edition:Srikakulam, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com

---

గళవారం 2023 | 3

## పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యవంతమైన సమాజం

(నిజంన్యూస్, టెక్కలి)

ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజిమెంట్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ ఎస్ఎస్ విభాగం అధ్వర్యంలో వలంటీర్లు చైతన్య ర్యాలిని నిర్వహించి, స్వచ్ఛతహీ సేవా అనే అంశంపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించినట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈకార్య క్రమంలో సొసైటీ డైరెక్టర్ టి.నాగశేషు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీ నివాసరావు, డీన్ డాక్టర్ డి.విష్ణుమూర్తి, ఎన్ఎస్ఎస్ పీఓ డాక్టర్ బి.బలరాం, ఎన్‌సిసి ఆఫీసర్ టి.మురళీమో హన్, ఎన్ఎస్ఎస్ తరగతి కో ఆర్డినేటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

---

**ఆంధ్రజ్యోతి** 5 **శ్రీకాకుళం** జిల్లా వార్తలు శనివారం 19 ఆగస్టు 2023

## రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి



రక్తదాతను అభినందిస్తున్న దృశ్యం

టెక్కలి: రోడ్డు ప్రమాదాలు, అత్యవసర సమయాల్లో క్షతగాత్రులకు రక్తం అవసరమవుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని ఆదిత్యం ఇంజనీ రింగ్ కళాశాల డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం కళాశాలలో 'చేయి చేయి కలుపుదాం' స్వచ్ఛంద సంస్థ, శ్రీకాకుళం గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఐతం విద్యార్థులు సమాజసేవలో ముందుండా లన్నారు. ఈ సందర్భంగా 97 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్టు తెలిపారు. రక్తదాతలను అభినందించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు భరద్వాజ్, లిఖిత, శ్రీకాంత్, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు, డీన్ విష్ణుమూర్తి, స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సంతోష్, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

---

**సాక్షి**

## రక్తదానంపై అపోహలు వీడాలి



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

టెక్కలి: రక్తదానంపై అపోహలు వీడి స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, రిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. విద్యార్థులంతా కలిసి 97 యూనిట్ల రక్తం దానం చేశారు. కార్యక్రమంలో వైద్యులు భరద్వాజ్, లిఖిత, శ్రీకాంత్, కళాశాల అధ్యాపకులు ఎ.ఎస్.శ్రీనివాసరావు, డి.విష్ణుమూర్తి, ఎం.జయమన్మథరావు, బి.బలరాం, ప్రకాశ్‌రావు, నర్సింహమూర్తి, చంద్రశేఖర్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఎస్.సంతోష్, బి.వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

19/08/2023 | Srikakulam(Tekkali) | Page : 3
Source : https://epaper.sakshi.com/

---

**ఈనాడు**
epaper.eenadu.net

## ఐతమ్‌లో రక్తదాన శిబిరం



ఐతమ్‌లో రక్తదానం చేస్తున్న విద్యార్థులు

టెక్కలి: టెక్కలి సమీపంలోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్, శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, చేయిచేయి కలుపుదాం స్వచ్ఛందసంస్థ సంయుక్తంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించాయి. శుక్రవారం జరిగిన మెగా రక్తదాన శిబిరంలో కళాశాల డైరెక్టర్ నాగేశ్వరరావు రక్తదానం ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరించారు. 97 మంది విద్యార్థులు శిబిరంలో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఏఎస్ శ్రీనివాసరావు, డీన్ డి.విష్ణుమూర్తి, జయమన్మథరావు, బలరాం పాల్గొన్నారు.

Date : 19/08/2023 EditionName : ANDHRA PRADESH( SRIKAKULAM ) PageNo :

ప్రజాశక్తి
www.prajasakti.com

# అమరుల త్యాగాలు స్మరించుకుందాం

## ఎస్‌పి జి.ఆర్.రాధిక

ప్రజాశక్తి- శ్రీకాకుళం

భారతదేశ స్వాతంత్ర్యం కోసం అమరులైన త్యాగమూర్తులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని ఎస్‌పి జి.ఆర్.రాధిక అన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా మేరా మట్టి, మేరా దేశ్ కార్యక్రమంలో శ్రీకాకుళం రూరల్ మండలం తండేవలస జిల్లా పోలీసు శిక్షణా కేంద్రంలో బుధవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా వాల్మీకోత్సవ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఇక్కడి మట్టిని సేకరించి దేశ కేంద్రానికి పంపిస్తున్నామని తెలిపారు. ప్రతిజ్ఞ, అమరవీరులకు గౌరవ వందనం, 75 మొక్కలు నాటి వసుధా వందనం, భారత ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశంతో కూడిన శిలాఫలకాల ఆవిష్కరణ, అమరవీరుల త్యాగాలు గుర్తించడం వంటి ఐదు రకాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సెట్ జాయింట్ డైరెక్టర్



కవిటి : ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపిపి పద్మ



ప్రతిజ్ఞ చేస్తున్న ఎస్‌పి రాధిక

ఎం.ఎస్.మహేశ్వర్, అదనపు ఎస్‌పిలు టి.పి. విఠలేశ్వర్, జె.తిప్పేస్వామి, డిఎస్‌పిలు ఎస్.బాలరాజు, డి.విజయ్ కుమార్, నాగేశ్వరరెడ్డి, సిఐలు, ఆర్‌ఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

**ఎచ్చెర్ల :** శ్రీకాకుళం ట్రిపుల్ ఐటి ఆధ్వర్యాన మండలంలోని బుడిటికంచరాం, ఎచ్చెర్ల, కేశవరావుపేట పంచాయతీల్లో మన దేశం.. మన మట్టి కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలను నాటారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ ప్రొఫెసర్ జగదీశ్వరరావు, ఒఎస్‌డి సుధాకర్‌బాబు, ఎం.మురళీరామకృష్ణ, డీన్ మోహనకృష్ణ చౌదరి, ఎఫ్ఒ డాక్టర్ ఆసిరినాయుడు, అసోసియేట్ డీన్ కె.రమణ, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ పెట్టింటి ముకుందరావు, పిఒలు డాక్టర్ జి.ఈశ్వరరావు, డాక్టర్ వి.సింహాచలం, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

**టెక్కలి రూరల్ :** ఆజాదీ కా అమృత్ ఉత్సవ్‌లో భాగంగా టెక్కలి ఆదిత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యాన 75 మొక్కలను నాటారు. కార్యక్రమంలో డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డాక్టర్ డి.విష్ణుమూర్తి, ఎన్‌ఎస్‌ఎస్ పిఒ డాక్టర్ బి.బలరాం పాల్గొన్నారు.

కె.కొత్తూరులో నిర్వహించిన నా భూమి నా దేశం కార్యక్రమంలో ఎంపిడిఒ హెచ్.వి.రమణమూర్తి పాల్గొని మొక్కలను నాటారు. ఎపిఒ బగాది ప్రసాదరావు, సర్పంచ్‌లు మెట్ట శంకరరావు, వాన తమిడియ్య, ఎంపిటిసి ప్రతినిధి పొందర శ్రీనివాసరావు, కార్యదర్శి కె.చంద్రరావు పాల్గొన్నారు.

**కోటబొమ్మాళి:** మండలంలోని జీయన్నపేట, జగన్నాథసాగరం గ్రామాల్లో నా భూమి-నాదేశం కార్యక్రమాన్ని నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు బోయిన మురళి, ఎంపిడిఒ కె.ఫణీంద్రకుమార్, ఉపాధి హామీ ఎపిడి ఎం.శైలజ, ఎపిఒ అరుణ్‌కుమార్, క్లస్టర్ ఇఒ జి.హరిప్రసాద్, బలగ సూర్యారావు పాల్గొన్నారు.

**కవిటి:** మండలంలోని ఆర్.కరాపాడులో నిర్వహించిన నా భూమి, నా దేశం కార్యక్రమంలో ఎంపిపి కడియాల పద్మ పాల్గొని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు కడియాల ప్రకాష్, స్థానిక సర్పంచ్ బచ్చయ్య, కార్యదర్శి ఆజ్మల్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



టెక్కలి రూరల్ : మొక్కలను నాటుతున్న 'ఐతమ్' విద్యార్థులు

ఈనాడు
epaper.eenadu.net

## విద్యార్థుల రక్తదానం



రక్తదాతలు ప్రాణదాతలతో సమానమని టెక్కలి సబ్‌కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఎన్‌ఎస్ ఎస్ సేవా శిబిరంలో భాగంగా ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు బుధవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఆయన మాట్లాడారు. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో 100 మందికి పైగా రక్తదానం చేశారు. కె.కొత్తూరు గ్రామస్థులు, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్తదాతలకు సబ్‌కలెక్టర్ ప్రశంసాపత్రాలు అందజేశారు. కళాశాల డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ ఏఎస్ శ్రీనివాసరావు, డీన్ డి.విష్ణుమూర్తి, అసోసియేట్ డీన్ ఎం.మన్మథరావు, ఎన్‌ఎస్ఎస్ పీవో బలరాం, దాసరి ప్రకాశ్, చంద్రశేఖర్, రెడ్‌క్రాస్ ప్రతినిధి పెంకి చైతన్యకుమార్, సమన్వయకర్త సత్యనారాయణ, పాత్రుడు పాల్గొన్నారు. –న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

Date : 27/04/2023 EditionName : ANDHRA PRADESH( SRIKAKULAM )
PageNo :

ABN
ఆంధ్రజ్యోతి

## రక్తదానంతో ప్రాణాలను కాపాడొచ్చు

**టెక్కలి:** రక్తదానం చేయడం ద్వారా అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడవచ్చని సబ్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం కె.కొత్తూరులో ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో వైద్య, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో ప్రమాద ఘటనల్లో రక్తస్రావమైన వారికి రక్తం అందించడం ద్వారా వారికి ప్రాణాపాయం తప్పుతుందన్నారు. ప్రతి ఒక్క యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన యువకులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు, డీన్ డాక్టర్ డి.విష్ణుమూర్తి, మన్మధరావు, ఎన్‌ఎస్‌ఎస్ పీవో బలరాం, అధ్యాపకులు రెడ్‌క్రాస్ ప్రతినిధి పెంకి చైతన్యకుమార్ పాల్గొన్నారు.



రక్తదాతలను అభినందిస్తున్న సబ్ కలెక్టర్

Date: 27/04/2023, Edition: Srikakulam District, Page: 7
Source : https://epaper.andhrajyothy.com

సమాజ చదరంగం సమగ్ర

# టెక్కలి ఆదిత్యలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిభిరం





(చదరంగం న్యూస్–టెక్కలి)
టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈనెల 1 వరకు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవాశిభిరం నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. బిటెక్ రెండో ఏడాదికి చెందిన సివిల్, మెకానికల్ విద్యార్థులకు మొదటి విడతగా ఈ శిభిరం నిర్వహించగా ఇందులో నెహ్రూ యువకేంద్రం సహకారంతో 'కేచి రైస్', స్వచ్ఛత పరిశుభ్రత, యోగా, యువతలో ఆత్మస్థైర్యం పెంపొందించుటకు స్వామి వివేకానంద భోధనలు వంటి అంశాల్లో ప్రత్యేక తరగతులు, కె. కొత్తూరులో ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. కేచి రైన్ పై చిత్రలేఖనం, క్విజ్ వంటి పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేసినట్లు డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి నాయకత్వ లక్షణాలు పెంపొందించుటకు ఎన్ఎస్ఎస్ సేవా పథకం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. సమాజ హితానికి ఉపయోగ పడే స్వచ్ఛంద సేవా కార్య క్రమాల్లో యువత ముమ్మరంగా పాల్గొనాలని ఆయన కోరారు. సమాజంలో ఉన్న సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి సాంకేతిక పరిష్కారాలు కనుగొనాలని డైరెక్టర్ సూచించారు. ఈ శిభిరంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్ డాక్టర్ డి.విష్ణుమూర్తి, పిఒ డాక్టర్ బి.బలరాం, విద్యార్థులు పాల్గొన్నారు.

శనివారం 15, మార్చి 2025

# కొణుసుల కొత్తూరులో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతినెల 3వ శనివారం చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీ ఎన్.ఎస్.ఎస్, ఉన్నత భారత అభియాన్, యస్.ఎ.సి ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులు గడపగడపకు వెళ్లి ప్లాస్టిక్ వ్యర్థాల హాని గురించి అవగాహన పెంచే ప్రచార ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ ఉపయోగాన్ని తగ్గించి, పునర్వినియోగపరిచే విధంగా ఉండే వస్తువులను ప్రోత్సహించేలా గ్రామ ప్రజలకు సూచనలు అందించారు. ముఖ్యంగా కాగితపు సంచులు, జూట్‌బ్యాగులు, స్టీల్, కాంపోస్టబుల్ వస్తువులను ఉపయోగించాలనే సందేశాన్ని ప్రచారం చేశారు. మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.వి మారుతి ప్రసాద్, గోపాలకృష్ణ, సురేష్, సుధాకరరావు లు పాల్గొన్నారు,



# కొణుసుల కొత్తూరులో స్వచ్ఛ ఆంధ్ర

జన ప్రతిధ్వని / టెక్కలి




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల 3వ శనివారం చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగం గా శనివారం ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీ ఎన్.ఎస్.ఎస్, ఉన్నత భారత అభియాన్, యస్.ఎ.సి ఆధ్వర్యంలో విద్యార్థులు ,అధ్యాపకులు గడపగడపకు వెళ్లి ప్లాస్టిక్ వ్యర్థాల హాని గురించి అవగాహన పెంచే ప్రచార ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ ఉపయోగాన్ని తగ్గించి, పునర్వినియోగపరచదగిన వస్తువులను ప్రోత్సహించేలా గ్రామ ప్రజలకు సూచనలు అందించారు. ముఖ్యంగా కాగితపు సంచులు, జూట్ బ్యాగులు, స్టీల్, కాంపోస్టబుల్ వస్తువులను ఉపయోగించాలనే సందేశాన్ని ప్రచారం చేశారు.. మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.వి మారుతి ప్రసాద్, గోపాలకృష్ణ, సురేష్ మరియు సుధాకర్ రావు లు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

# అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం మెకానికల్, ఈఈఈ విద్యార్థులకు అగ్నిప్రమాదాల నివారణపై శిక్షణ తరగతులు నిర్వహించారు. విశాఖకు చెందిన సన్‌రైజ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫైర్ అండ్ సేఫ్టీ శిక్షకుడు జి.భాస్కర్ పాల్గొని మాక్‌డ్రిల్ చేపట్టారు. అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ ఏఎస్ శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ పీవో ఎస్‌వీ మారుతీప్రసాద్, కోఆర్డినేటర్లు లోకనాథం, జగదీశ్వరరావు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

Date : 01/03/2025 EditionName :
ANDHRA PRADESH
( SRIKAKULAM ) PageNo :




# చాకిపల్లిలో 'స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛ దివస్'

(సిక్కోలుటుడే, టెక్కలి)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ్ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం కె కొత్తూరు ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల యన్.యస్.యస్. విభాగానికి చెందిన విద్యార్థులు టెక్కలి మండలం చాకిపల్లి గ్రామం లో గడప గడపకు వెళ్లి తడిచెత్త పొడిచెత్త యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ.. మన పరిసరాలను మనమే పరిశుభ్రం గా ఉంచుకోవాలని యన్.యస్.యస్ పి.ఓ యస్.వి మారుతి ప్రసాద్ ఆధ్వర్యం లో అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు కె.పి.యస్ సూర్యనారాయణ, జె సురేష్, చిరంజీవి పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద ఆదర్శాలను యువత ఆచరించాలి

ఐతంలో స్వామి వివేకానంద జన్మదిన వేడుక



జర్నలిస్ట్ పవర్ టెక్కలి: భరతమాత ముద్దుబిడ్డ స్వామి వివేకానంద జన్మదిన వేడుక (తిధి ప్రకారం) టెక్కలి ఆదిత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజనీరింగ్ కళాశాల లో మంగళవారం భక్తి శ్రద్ధతో నిర్వహించారు, ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఏఎస్ శ్రీనివాసులు స్వామిజి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం విద్యార్థులనుద్దేసించి ఆయన మాట్లాడుతూ వివేకానందస్వామీ, యువతకు స్ఫూర్తి ప్రదాత, శీల సంపదకు,ఏకాగ్రతకు, దేశభక్తికి వివేకానందుని బోధనలు ఉపకరిస్తాయుని, అయినా బోధనలు యువత స్ఫూర్తిగా స్వీకరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మారుతి ప్రసాద్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




టెక్కలి: ఐతం కళాశాలలో విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఆర్డీవో కృష్ణమూర్తి

epaper.eenadu.net

## యువతలో సామాజిక బాధ్యత పెరగాలి



రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఆర్డీవో కృష్ణమూర్తి

టెక్కలి, న్యూస్‌టుడే: యువతలో సామాజిక బాధ్యత పెరగాలని టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి అన్నారు. టెక్కలి సమీపంలోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్‌సీసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన సందర్శించారు. 160 మంది విద్యార్థులు శిబిరంలో రక్తదానం చేశారు. కళాశాల డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. కళాశాలలో ఏఐ మిషన్ లెర్నింగ్ విభాగానికి చెందిన అధ్యాపకులు ఎంవీబీ చంద్రశేఖర్, ప్రదీప్‌కుమార్ మహాపాత్రో, దశరథ, కేవీ చంద్రశేఖర్ రచించిన 'ఆపరేటింగ్ సిస్టమ్స్' పుస్తకాన్ని శనివారం ఆవిష్కరించారు.

Date : 01/12/2024 EditionName : ANDHRA PRADESH ( SRIKAKULAM ) PageNo :

## ఐతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు



టెక్కలి, రేపటి ఉదయం అక్టోబర్ 2 : టెక్కలి ఆదిత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతిపిత మహాత్మాగాంధీ, దేశ మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రిల నిస్వార్థతను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు గత నెల 17 నుండి ఈనెల 2 వరకు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో ఐతమ్ ఎన్ఎస్ఎస్ యూనిట్ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టింద న్నారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ ఎస్.వి.మారుతీ ప్రసాద్, చీఫ్ వార్డెన్ డా. ఎం. జయమన్మధరావు, హెచ్చిడీ డా. ఎం.వి.రమణయ్య, అధ్యాపకులు సూర్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

సారవకోట: మొక్కలతో పర్యావరణాన్ని పరిరక్షించవచ్చునని ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు అన్నారు. మండలంలోని వడ్డినవలస గ్రామంలో రడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నాటి సంరక్షించాలన్నారు.

రెడ్డీస్ ఫౌండేషన్ డిప్యూటీ మేనేజర్ హరిబాబు మాట్లాడుతూ వాతావరణం కాలుష్యం కారణంగా ప్రస్తుతం స్వచ్ఛమైన గాలి కొనుక్కునే స్థితికి చేరుకున్నామని, కాలుష్య నివారణకు మొక్కలు నాటకపోతే మానవ మనుగడకు తీవ్ర ప్రమాదం వాటిల్లుతుందన్నారు. కాలుష్య నివారణకు పాలథిన్, ప్లాస్టిక్ బాటిళ్ల వాడకాన్ని తగ్గించాలన్నారు. గ్రామంలో టెక్కలి ఐతం ఇంజినీరింగ్ కళాశాల



మొక్కలు నాటుతున్న ఎంపీపీ కూర్మినాయుడు, రెడ్డీస్ ఫౌండేషన్ డిప్యూటీ మేనేజర్

విద్యార్థులు ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య పనులు చేపట్టారు. వ్యవసాయాధికారి వెంకటరావు, రైతు ఇప్పిలి రామ్మోహనరావు, బాల, ఐతం కళాశాల ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ మారుతీ ప్రసాద్, రెడ్డీస్ లేబరేటరీస్ ఏరియా మేనేజర్ తవిటి నాయుడు పాల్గొన్నారు.

01/10/2024 | Srikakulam(Amudalavalasa) | Page : 9
Source : https://epaper.sakshi.com/




# నూతన ఆవిష్కరణపై దృష్టి సారించాలి

**టెక్కలి:** ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని కేఎంవీ, హైదరాబాద్ ప్రాజెక్ట్ వైస్‌ప్రెసిడెంట్ హరేరామ్ పెందుర్తి అన్నారు. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఆదివారం ఇంజనీర్ల దినోత్సవాన్ని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించారు. మోక్షగుండం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ప్రాక్టికల్ నాలెడ్జ్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఉద్దానం నీటి ప్రాజెక్ట్ డీఈ దువ్వల ఆశాలత, కళాశాల డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు, కన్వీనర్ దినకర్, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాల వేస్తున్న డైరెక్టర్ నాగేశ్వరరావు




ఉత్తరాంధ్ర
తెలుగు దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం 6-9-2024 పేజీలు 11
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం


# ఐతమ్ లో ఘనంగా డాక్టర్ సర్వేపల్లి జయంతి

టెక్కలి, సెప్టెంబర్ 5, సూర్యన్యూస్:

ఆదిత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుక ఘనంగా జరిగింది. ఐతమ్ డైరెక్టర్ డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు, కార్యదర్శి ఎల్. ఎల్. నాయుడు, కోశాధికారి బంకాల నాగరాజు, డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావులు డాక్టర్ రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.సోమేశ్వరరావు మాట్లాడుతూ అధ్యాపక బృందమంతా సర్వేపల్లిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అధ్యాపకుడిగా మాత్రమే కాక రాజకీయంగా అనేక పదవుల్లో బాధ్యతలు నిర్వహించి బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించారన్నారు. బోధన నైపుణ్యతలను నిరంతరం పెంచుకొని విద్యార్థుల హృదయాలను గెలిచిన వారే ఉత్తమ బోధకులుగా గుర్తింపు పొందుతారన్నారు. ఆదర్శ అధ్యాపకుల వల్ల మాత్రమే విద్యాసంస్థలకు, సమాజానికి మేలు కలుగుతుందన్నారు. బోధనలో నైపుణ్యతలను పెంచటంలో నిరంతరం యాజమాన్యం అధ్యాపకులకు అండదండగా ఉంటుందన్నారు. అగ్రగామి ఇంజనీరింగ్ కళాశాలల్లో ఒకటిగా దేశ వ్యాప్తంగా ఐతమ్ స్థాయిని పెంచుటకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని కళాశాల కార్యదర్శి ఎల్. ఎల్. నాయుడు, కోశాధికారి బంకాల నాగరాజులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా 2023 2024 విద్యాసంవత్సరంలో పిహెచ్‌డి పూర్తి చేసిన అధ్యాపకులు సత్కరించారు. వివిధ అంశాల్లో పరిశోధనలు చేసిన అధ్యాపకులకు ప్రోత్సాహక నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, అకడమిక్ డీన్ డాక్టర్ డి.శ్రీరాములు, విభాగాధిపతులు డీన్లు, అసోసియేట్ డీన్లు, వార్డెన్లు, అసిస్టెంట్ హెచ్ఓడీలు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర
సూర్య
www.suryaa.com
శుక్రవారం 16-8-2024 పేజీలు 9
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం

# ఐటమ్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుక



[illegible]

15 గురువారం 2024
3

## టెక్కలిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

(నిజం న్యూస్ టెక్కలి)

బ్రిటిష్ పాలనను ఎదిరించి దేశానికి స్వాతంత్ర ఫలాలు సాధించి పెట్టిన ఎందరో త్యాగమూర్తుల కృషి ఫలితమే, నేడు స్వాతంత్ర



దినోత్సవ వేడుకలు అని పలువురు పేర్కొన్నారు. గురువారం టెక్కలిలో వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని గౌరవించాలని, 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. టెక్కలి ఆర్డిఓ సుదర్శన దొర, స్థానిక తహసిల్దార్ దిలీప్ చక్రవర్తి, సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు, ఐతమ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఛైర్మన్ డాక్టర్ కొంచాడ సోమేశ్వర రావులు మూడు రంగుల మువ్వన్నెల జెండాను ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు.

సాక్షి

# హెల్మెట్ ధారణతో ప్రాణాలకు రక్షణ




మాట్లాడుతున్న టెక్కలి ఇన్‌చార్జి సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు

**టెక్కలి:** హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల సమయంలో ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చని టెక్కలి ఇన్‌చార్జి సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు అన్నారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అనే అంశం పై శుక్రవారం టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షలాది రూపాయల విలువైన ద్విచక్ర వాహనాలు నడుపుతూ చిన్నపాటి హెల్మెట్ లేకపోవడం వల్ల ప్రాణాలు పోయే పరిస్థితులు దాపురిస్తున్నాయని, ఫలితంగా కుటుంబ సభ్యులకు తీరని శోకం మిగులుతుందన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలని కోరారు. కార్యక్రమంలో మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ డి.సంజీవరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.వివేకానంద, సీనియర్ న్యాయవాదులు పి.సాయిరాజు, పి.ఆనంద్ పి.మధుబాబు, కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, ఏఎస్ఐ టి.నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

13/07/2024 | Srikakulam(Tekkali) | Page : 11
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

# శిరస్త్రాణంతో ప్రాణాలకు రక్షణ

టెక్కలి పట్టణం, నరసన్నపేట, పాతపట్నం, న్యూస్‌టుడే: శిరస్త్రాణం ద్విచక్ర వాహనదారుల ప్రాణాలకు రక్షణగా నిలుస్తుందని సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు పేర్కొన్నారు. టెక్కలి సమీపంలోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ❖ పాతపట్నం ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల, మహేంద్ర డిగ్రీ కళాశాల, మహేంద్ర జూనియర్ కళాశాల, ఉప కారాగారంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుల్లో జూనియర్ సివిల్ జడ్జి తేజ చక్రవర్తి మల్ల పాల్గొన్నారు. శిరస్త్రాణం వినియోగంపై అవగాహన కల్పించారు. ❖ ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని సీఐ ప్రసాదరావు అన్నారు. నరసన్నపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు.

Date : 13/07/2024 EditionName : ANDHRA PRADESH( SRIKAKULAM ) PageNo :

ఆంధ్రజ్యోతి 5 శ్రీకాకుళం
జిల్లా వార్తలు
మంగళవారం 2 జూలై 2024

# రక్తదానంపై అవగాహన కల్పించండి

**టెక్కలి:** రక్తదానంపై యువతకు మరింత అవగాహన కల్పించాలని ఐతం కళాశాల చైర్మన్ డాక్టర్ కె.సోమేశ్వరరావు అన్నారు. సోమవారం డాక్టర్స్‌డేని పురస్కరించుకుని కళాశా లలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. కళాశాల ఎన్‌ఎస్‌ఎస్, రెడ్‌క్రాస్ సొసైటీ, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సంయుక్తంగా నిర్వహించిన శిబిరంలో 98 మంది విద్యార్థులు రక్తదానం చేసినట్లు డైరెక్టర్ నాగేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి ఎల్ఎల్ నాయుడు, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు, డీన్ డాక్టర్ విష్ణుమూర్తి, ఎన్ఎస్ఎస్ పీవో కె.మా రుతీప్రసాద్, రోటరీ, రెడ్‌క్రాస్ ప్రతినిధులు పాల్గొన్నారు.




# రక్తదాన శిబిరానికి స్పందన


బొబ్బిలి రూరల్ : రక్తదానం చేస్తున్న యువకులు

ప్రజాశక్తి- బొబ్బిలి రూరల్

బొబ్బిలి ఆదిత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఉచిత మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. శ్రీకాకుళం ఇండియన్ రెడ్‌క్రాస్, జీజీహెచ్, ఐతమ్ ఎన్ఎస్ఎస్ యూనిట్లు సంయుక్తంగా ఈ శిబిరాన్ని నిర్వహించి 98 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా ఐతమ్ చైర్మన్ డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు మాట్లాడుతూ డాక్టర్స్ డేను పురస్కరించుకొని ఐతమ్ కళాశాల రక్తదాన శిబిరం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. యువకుల్లో రక్తదానంపై మరింత అవగాహన కల్పించాలని కోరారు. రక్తదాన శిబిరాలు నిర్వహించడంలో ఐతమ్ యాజమాన్యం చూపుతున్న చొరవను అభినందించారు. అనంతరం రక్తదాతలకు ప్రశంసాపత్రాలను సోమేశ్వరరావు, కార్యదర్శి ఎల్.ఎల్.నాయుడు, డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్ డాక్టర్ డి.విష్ణుమూర్తి, డెంట్ అఫైర్ డీన్ డాక్టర్ శాంతికుమార్, ఎన్ఎస్ఎస్ పిఒ కె.వి.మారుతీప్రసాద్, రోటరీ క్లబ్ ప్రతినిధులు కె.ఎస్.వి.దుర్గాప్రసాద్, కె.నాగేశ్వరరావు, పి.చైతన్యకుమార్, డాక్టర్ సునీతా. జీజీహెచ్ కౌన్సిలర్ తాతారావు, శరత్బాబు, సునీతా పాల్గొన్నారు.

**ఇచ్ఛాపురం** : డాక్టర్ డే సందర్భంగా రోటరీక్లబ్ ఆధ్వర్యాన రక్తదాన శిబిరం నిర్వహించారు. స్థానిక గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ డెంటల్ కేర్ ఆస్పత్రి ఆవరణలో ఉద్దానం బ్లడ్ బ్యాంకు స్టోరేజ్ సోంపేట సౌజన్యంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ మేరకు 65 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు చైర్మన్ వేదవ్యాస్, ప్రెసిడెంట్ రాజ్‌కుమార్, సెక్రటరీ దినేష్ కుమార్, పాత దాసు, వి.సురేష్, రామారావు పాల్గొన్నారు.

## సాక్షి

# రక్తదానం సామాజిక బాధ్యత

టెక్కలి: ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానం చేయాలని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె.సోమేశ్వరరావు పిలుపునిచ్చారు. వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం స్థానిక కళాశాలలో రెడ్‌క్రాస్, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 98 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి ఎల్.ఎల్.నాయుడు, డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు, రెడ్‌క్రాస్ ప్రతినిధి పి.చైతన్య, ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, టీసీ డి.విష్ణుమూర్తి, ప్లేస్‌మెంట్ విభాగం ప్రతినిధి శాంతికుమార్, ఎన్ఎస్ఎస్ పీవో కె.మారుతిప్రసాద్, రోటరీ క్లబ్ ప్రతినిధులు కె.ఎస్.వి.దుర్గాప్రసాద్, కె.నాగేశ్వరరావు, వైద్య సిబ్బంది సుశీల, తాతారావు, శరత్‌బాబు ఉన్నారు.



టెక్కలి: రక్తదానం చేస్తున్న విద్యార్థులు

**వైద్యులకు సన్మానం**

పలాస: పలాసకు చెందిన ఐదుగురు ప్రముఖ వైద్యులను సోమవారం ఘనంగా సన్మానం చేశారు. అంతర్జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా డాక్టర్ ఎం.మల్లేశ్వరరావు, తమ్మినేని పాపినాయుడులను పలాస-కాశీబుగ్గ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సత్కరించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఎందు దొర, ప్రధాన కార్యదర్శి టి.మాధవరావు, కోశాధికారి ఎస్.అప్పారావు, సంయుక్త కార్యదర్శి డాక్టర్ కుమార్‌నాయక్, కోఆర్డినేటర్ తెప్పల కృష్ణమూర్తి, ఎల్.మల్లేశ్వరరావు, పి.వెంకటరావు ఉన్నారు.

**65 మంది రక్తదానం**

ఇచ్ఛాపురం: డాక్టర్స్‌డే సందర్భంగా రోటరీక్లబ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 65 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ డెంటల్ ఆస్పత్రి సౌజన్యంతో విద్యానం బ్లడ్‌బ్యాంక్ స్టోరేజ్ సహకారంతో మెగా బ్లడ్‌బ్యాంక్ కార్యక్రమాన్ని స్థానిక రోటరీక్లబ్ వారు నిర్వహించారు. రక్తదాతలకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రాజేశ్‌కుమార్, దినేష్‌కుమార్, ప్రాజెక్టు డైరెక్టర్ వేదవ్యాస్, రోటరీక్లబ్ ప్రతినిధులు తులసీదాస్, సురేష్, శ్యామ్, రామారావు, మన్మథ్ పాల్గొన్నారు.

02/07/2024 | Srikakulam(Tekkali) | Page : 11
Source : https://epaper.sakshi.com/

10:01 PM | 9.9KB/s




**శ్రీకాకుళం: స్వచ్ఛ నాగావళి.. మనందరి బాధ్యత**

నదులను దేవతలుగా కొలిచే సాంప్రదాయం మన భారతీయ సంస్కృతిలో ఆనాదిగా నుంచి వస్తుందని వాటిని పరిరక్షించే బాధ్యత అందరిపై ఉందని శ్రీకాకుళం నగర వాసులకు దాహార్తిని తీర్చే నాగావళి నది పరిరక్షణకు ముందుకు వస్తున్న యువతకు సలాం చెబుతున్నామని శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట్ రావు అన్నారు. ఆదివారం నగరంలో హాయతి నగరం ఒడ్డున నాగావళి నది పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు.

3:43 PM | 55 of 168 Stories

35 0 2

## జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

www.jatheeyavaartha.com
17 Jun 2024 - Page 4

# స్వచ్ఛ నాగావళి.. మనందరి బాధ్యత

**శ్రీకాకుళం నగరపాలక ఆరోగ్యశాఖాధికారి వెంకటరావు - నాగావళి నది పరిశుభ్రతకు నడుము బిగించిన యువత**




శ్రీకాకుళం, జూన్ 16 (వార్త): స్వచ్ఛ నాగావళి మనందరి బాధ్యత కావాలని, నదీజలాలు కలుషితం కాకుండా చూడడం సామాజిక బాధ్యతని శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరావు అన్నారు. ఆదివారం శ్రీకాకుళం నగరంలోని హయాతినగరం ఒడ్డున నాగావళి నదిలో పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువత పెద్ద ఎత్తున తరలివచ్చి నదిలోని చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛ శ్రీకాకుళంలో భాగస్వాములు కావాలని కోరారు. నదుల్లో చెత్తను వేయడం వల్ల నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. నదీ పరిసర ప్రాంతీయులు చెత్తను నదిలో వేయవద్దని కోరారు. వార్డుల్లోకి వచ్చే చెత్త తరలించే వాహనాలకు చెత్తను ఇవ్వాలని సూచించారు. అలాగే చెత్త కుండీల్లోనే వేయాలన్నారు. శ్రీకాకుళం నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దంలో సహకారం అందించాలన్నారు. నదిని శుభ్రం చేసేందుకు పెద్ద ఎత్తున స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువత రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు గేదెల ఇందిరాప్రసాద్, సానపు జోగినాయుడు, గోలీ ఉమా మహేశ్వర రావు, డాక్టర్ జీవన్ రావు, టీడీపీ నేత కోరేటి వెంకన్న యాదవ్, ఐతం ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం అధికారులు ఆచార్య విష్ణుమూర్తి, డాక్టర్ బలరాం, హలో సిక్కోలు ప్రతినిధులు పి.ప్రశాంత్, మధు, ప్రదీప్, యువత పాల్గొన్నారు.

విశాలాంధ్ర

# ఐతమ్‌లో ఉచిత మెగా దంత వైద్య శిబిరం



విశాలాంధ్ర - టెక్కలి : ఆదిత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం ఉచిత దంత వైద్య శిబిరం జరిగిందని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం శ్రీ సాయి డెంటల్ కళాశాల మరియు రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వైద్యులు డాక్టర్ ప్రత్యూష, క్యాంప్ ఇన్చార్జ్ జయంతి లు పాల్గొని 900 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐతమ్ ఇంచార్జ్ ప్రిన్సిపల్ బివి రమణ, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి ఎస్ వి మారుతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
శుక్రవారం
16-8-2024
పేజీలు 9
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం


# ఐటమ్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుక



టెక్కలి, ఆగస్టు 15, మేజర్‌న్యూస్: ఆదిత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్ మెంట్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో గురువారం భారత 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు కళాశాల చైర్మన్ డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు జాతీయ జండాను ఎగురవేయగా కార్యదర్శి ఎల్.ఎల్. నాయుడు, డైరెక్టర్ ప్రొఫెసర్ శ్వరరావు లోడిని భోధనేతర సిబ్బంది,ఎన్సిసి, ఎన్ఎస్ఎస్, రక్షణదళ సిబ్బంది, విద్యార్థులు గౌరవ వందనం చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటయోదుల త్యాగాలను స్మరించారు.

యువత ఓటు హక్కును వినియోగించుకోవాలని, మత్తుపానీయాలు, మాదక ద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తపడాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారిశ్రామికీకరనకు ఎంతో కృషి చేస్తున్నాయని వాటిని అందిపుచ్చుకొని పెద్ద ఎత్తున యువత ఉపాధి, ఉద్యోగాలు సాధించాలన్నారు. డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు మాట్లాడుతూ సాంకేతిక విద్యద్వారా దేశాభివృద్ధికి పాటు పడాలన్నారు. నాణ్యమైన విద్యాభివృద్ధికి కళాశాల చేస్తున్న కృషిని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంక్లో 201 నుండి 300 స్థానంలో ఐతమ్ నిలవడం గర్వకారణంగా ఉందన్నారు. రాష్ట్రాన్ని, శ్రీకాకుళం జిల్లాను మత్తుపానీయాల రహితంగా చేయుటకు విద్యార్థులతో ప్రమాణం చేయించారు. ఈ జెండా వందన కార్యక్రమంలో డీన్లు, హెచ్ ఒడిలు,అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

[redacted]

విశాలాంధ్ర

**ఆదిత్య కళాశాలలో...** ఆదిత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణంలో గురువారం భారత 78వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ కొంచాడా సోమేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యదర్శి ఎల్ ఎల్ నాయుడు, డైరెక్టర్ ప్రొఫెసర్ వివి నాగేశ్వరరావు, బోధన, బోధనేతర సిబ్బంది, ఎన్ సీసీ, ఎన్ఎస్ఎస్, రక్షణ దళ సిబ్బంది, విద్యార్థులు గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ సోమేశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాట యోధుల త్యాగాలను స్మరించారు. యువత ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీన్లు, హెచ్ఓడిలు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు

# టెక్కలిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

(నిజం న్యూస్ టెక్కలి)

బ్రిటిష్ పాలనను ఎదిరించి దేశానికి స్వాతంత్ర ఫలాలు సాధించి పెట్టిన ఎందరో త్యాగమూర్తుల కృషి ఫలితమే, నేడు స్వాతంత్ర



దినోత్సవ వేడుకలు అని పలువురు పేర్కొన్నారు. గురువారం టెక్కలిలో వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని గౌరవించాలని, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. టెక్కలి ఆర్డిఓ సుదర్శన దొర, స్థానిక తహసిల్దార్ దిలీప్ చక్రవర్తి, సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు, ఐతమ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో చైర్మన్ డాక్టర్ కొంచాడ సోమేశ్వర రావులు మూడు రంగుల మువ్వన్నెల జెండాను ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు.

27 Jun 2025
Jyothi

# ఐతమ్ విద్యార్థులతో మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన సదస్సు




**టెక్కలి జ్యోతి న్యూస్**

స్థానిక ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం జరిగిన యాంటీ డ్రగ్స్ డే సందర్భంగా ఇంజనీరింగ్ మరియు పాలిటెక్నిక్ విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగంపై కలిగే నష్టాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ ఎస్ శ్రీనివాసరావు వివరించారు.మాదక ద్రవ్యాల వినియోగం కారణంగా మానసిక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని విద్యార్థి దశలో లోనైతే జీవితాలు నాశనమవుతాయని విద్యార్థులతో మత్తు పదార్థాలు దరి చేర్చమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు డాక్టర్ ఆర్ శాంతి కుమార్ డీన్, స్టూడెంట్ ఎఫైర్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎస్ మారుతి కుమార్, చీఫ్ వార్డెన్ డాక్టర్ మల్ల జయ మన్మధరావు, వార్డెన్ ఆరంగి దశరథ మరియు ఐతం కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

**టెక్కలి:** మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కిమ్స్ ఆస్పత్రి వైద్యులు ఎస్.సుకన్య, జి.చైతన్య సూచించారు. టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం ఆరోగ్యం –సామరస్యం అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళల్లో తరచూ వచ్చే చిన్నపాటి ఆరోగ్య సమస్యలపై నిర్లక్ష్యం వహించవద్దన్నారు. అంతకు మునుపు హృదయ సంబంధిత వైద్యులతో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, ఎన్ ఎస్ఎస్ కోఆర్డినేటర్ మారుతీప్రసాద్ పాల్గొన్నారు.

# ఐతమ్‌లో మెగా వైద్యశిబిరం

**టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే:** టెక్కలి సమీపంలోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, కిమ్స్ ఆసుపత్రి సంయుక్తంగా బుధవారం హృదయ సంబంధిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించాయి. కళాశాలలోని ఉద్యోగులకు ఉచితంగా బీపీ, షుగర్, ఈసీజీ, టుడీఎకో తదితర ఆరోగ్యపరీక్షలు నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు శిబిరాన్ని ప్రారంభించగా ప్రిన్సిపల్ ఏఎస్ శ్రీనివాసరావు, వైద్యుడు సాత్విక్, క్యాంపు కోఆర్డినేటర్లు గోపి, రాజశేఖర్, ఎన్ఎస్ఎస్ పీవో ఎస్‌వీ మారుతీప్రసాద్ పాల్గొన్నారు.

## 'ఐతమ్'లో వైద్య శిబిరం

**టెక్కలి రూరల్:** టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యాన జెమ్స్ ఆస్పత్రి, శ్రీకాకుళం సహకారంతో 'హృదయ సంబంధిత వైద్య పరీక్షల శిబిరం' బుధవారం నిర్వహించారు. ఉద్యోగుల కు ఉచితంగా బిపి, సుగర్, ఇసిజి, టుడి-ఎకో వంటి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరాన్ని ముఖ్య అతిథులుగా కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ కళాశాలలో ఇటువంటి శిబిరాలు నిర్వహించడం వల్ల సిబ్బంది ముందుగానే తమ ఆరోగ్య పరిస్థితులు తెలుసుకోవచ్చునన్నారు. దీని ద్వారా ముందు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్య సమస్యలు నుంచి బయట పడొచ్చునని ఆశాభావం వ్యక్తం చేశారు. కిమ్స్ ఆస్పత్రి వైద్యులు సత్విక్, క్యాంప్ కో-ఆర్డినేటర్లు గోపి, రాజశేఖర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఎస్.వి. మారుతీప్రసాద్ పాల్గొన్నారు.



Chota News

# ఐతంలో మెగా వైద్య శిబిరం

శ్రీకాకుళం: ఐతంలో ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్, కిమ్స్ ఆసుపత్రి సహకారంతో బుధవారం హృదయ సంబంధిత వైద్య శిబిరం నిర్వహించారు. కళాశాల సిబ్బందికి బీపీ, షుగర్, ఈసీజీ, టూడీ-ఎకో పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. డైరెక్టర్ వీవీ.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎఎస్.శ్రీనివాసరావు శిబిరాన్ని ప్రారంభించారు. ఆరోగ్య పరీక్షలతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవచ్చని నాగేశ్వరరావు పేర్కొన్నారు. డా. సత్వీక్ నేత్రుత్వంలో వైద్యబృందం శిబిరాన్ని నిర్వహించారు.

రాజేష్, టెక్కలి | 25 mins ago

విశాలాంధ్ర

# ఐతమ్‌లో మెగా వైద్య శిబిరం



విశాలాంధ్ర - టెక్కలి : మండలం లోని స్థానిక ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వ ర్యంలో కిమ్స్ ఆసుపత్రి, శ్రీకాకుళం సహకారంతో హృదయ సంబంధిత వైద్య పరీక్షల శిబిరం బుధవారం ఐతమ్ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ శిబిరంలో కళా శాలలోని ఉద్యోగులు కు ఉచితంగా బీపీ, షుగర్, ఈసీజీ, టుడి-ఎకో వంటి ఆరోగ్య పరీక్షలు నిర్వ హించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డా.ఎ.ఎస్. శ్రీనివాసరావు పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ నాగేశ్వర రావు మాట్లాడుతూ కళాశాలలో ఇటువంటి శిబిరాలు నిర్వహించడం వలన సిబ్బంది ముందు గానే తమ ఆరోగ్య పరిస్థితులు తెలుసుకోవడం ద్వారా ముందు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్య సమస్యలు నుండి బయట పడొచ్చునని ఆశాభావం వ్యక్తం చేశారు. కిమ్స్ హాస్పిటల్ వైద్యులు డా.సత్విక్, క్యాంప్ కో ఆర్డినేటర్లు గోపి మరియు రాజశేఖర్ తమ వైద్య బృందంతో కలిసి చికిత్సలు, శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐతమ్ ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎస్.వి. మారుతి ప్రసాద్ సమన్వయం చేశారు.

Date: 07/08/2025, Edition: 100(Srikakulam), Page: 2
Source : https://epaper.visalaandhra.com/

విశాలాంధ్ర

# ఐతమ్‌లో విద్యార్థినులకు ఆరోగ్యంపై అవగాహన




**విశాలాంధ్ర - టెక్కలి :** మండలంలోని ఐతమ్ కళాశాలలో బుధవారం జరిగిన బాలికల ఆరోగ్యం - సామరస్యం అనే అంశముపై, కిమ్స్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఎస్ సుకన్య, డాక్టర్ జి చైతన్య కిరణ్,లు పాల్గొని మహిళలలో వచ్చే గర్భ, శ్వాసకోశ వ్యాధులు పై అవగాహన పరుచుటకు కళాశాల వుమెన్ డెవలప్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ కెవి.లలితా భవాని సమన్వయంతో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డైరెక్టర్ ప్రొఫెసర్ వివి నాగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యంగా చదువుకున్న అమ్మాయిలు, బోజనము మరియు నిద్రలలో సమయపాలన పాటించక మానసిక వత్తిడి వలన ఇటువంటి అనారోగ్య సమస్యల బారిన పడడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అబిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సుకన్యకు కలశాల డైరెక్టర్ నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎఎస్ శ్రీనివాసరావు మెమంటో అందజేశారు.

Date: 07/08/2025, Edition: 100(Srikakulam), Page: 1
Source : https://epaper.visalaandhra.com/




Chota News

# 'నిజాయితీ, కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలి'

శ్రీకాకుళం: టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్య్ర ఉద్యోమ పోరాట యోధుల త్యాగాలను వివరించారు. దేశభక్తి, నిజాయితీ, కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐతమ్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుక

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

స్థానిక ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం నిర్వహించుకున్న 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కళాశాల యాజమాన్య సభ్యులు చైర్మన్ డాక్టర్ కె.సోమేశ్వరరావు, కార్యదర్శి ఎల్.ఎల్. నాయుడు, డైరెక్టర్ ప్రొఫెసర్ వీవీ నాగేశ్వరరావులు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం ఎలా వచ్చింది, స్వాతంత్ర్యోద్యమ పోరాట యోధుల త్యాగాలు, జాతీయ జెండా ఆవిష్కరణ, మూడు రంగులు, అశోక్ చక్రం విశిష్టత గూర్చి వివరించారు. సాంకేతికవిద్య "ఆవశ్యకత భారత్‌కు ప్రపంచ దేశాల్లో ఉన్న గుర్తింపు, మానవవనరుల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలపై వివరించారు. ఐతమ్ కళాశాల యాజమాన్యం వ్యక్తి నిర్మాణానికి, సమాజ నిర్మాణానికి, దేశ నిర్మాణానికి విద్యార్థి దశనుండే తీసుకుంటున్న చర్యల గూర్చి, కల్పిస్తున్న మౌళిక వసతుల గూర్చి పేర్కొంటూ వీటిని విద్యార్థులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతీ పౌరుడూ దేశభక్తి, నిజాయితీతోపాటుగా కష్టించి పనిచేసే తత్వాన్నికూడా అలవర్చుకోవాలని విద్యార్థులకు హితవు పలికారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులు, సెక్యూరిటీ సిబ్బంది అందజేసిన గౌరవ వందనాన్ని చైర్మన్ డాక్టర్ కె.సోమేశ్వరరావుతో పాటు యాజమాన్య సభ్యులు స్వీకరించారు. ఐతమ్ ఎడ్యుకేషన్ సొసైటీ డైరెక్టర్ టి. నాగశేషు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్. శ్రీనివాసరావు, డీన్లు, అసోసియేట్ డీన్లు, డాక్టర్ డి. విష్ణుమూర్తి, డాక్టర్ ఎం.జయమన్మదరావు, ఢీన్ అండ్ స్టూడెంట్ ఎఫైర్ డి.శాంతికుమార్, హెచ్‌ఓడీలు డాక్టర్ డి.శ్రీరాములు, డాక్టర్ అశోక్, డాక్టర్ పి.దినకర్, సీనియర్ అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఎస్టేట్ మేనేజర్ పిరియ రమేష్, పీడిలు ఎస్. లక్ష్మణమూర్తి.

# సాక్షి

# మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

**సారవకోట:** మొక్కలతో పర్యావరణాన్ని పరిరక్షించవచ్చునని ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు అన్నారు. మండలంలోని వడ్డినవలస గ్రామంలో రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నాటి సంరక్షించాలన్నారు.

రెడ్డీస్ ఫౌండేషన్ డిప్యూటీ మేనేజర్ హరిబాబు మాట్లాడుతూ వాతావరణం కాలుష్యం కారణంగా ప్రస్తుతం స్వచ్ఛమైన గాలి కొనుక్కునే స్థితికి చేరుకున్నామని, కాలుష్య నివారణకు మొక్కలు నాటకపోతే మానవ మనుగడకు తీవ్ర ప్రమాదం వాటిల్లుతుందన్నారు. కాలుష్య నివారణకు పాలథిన్, ప్లాస్టిక్ బాటిళ్ల వాడకాన్ని తగ్గించాలన్నారు. గ్రామంలో టెక్కలి ఐతం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య పనులు చేపట్టారు. వ్యవసాయాధికారి వెంకటరావు, రైతు ఇప్పిలి రామ్మోహనరావు, బాల, ఐతం కళాశాల ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ మారుతీ ప్రసాద్, రెడ్డీస్ లేబరేటరీస్ ఏరియా మేనేజర్ తవిటి నాయుడు పాల్గొన్నారు.



**మొక్కలు నాటుతున్న ఎంపీపీ కూర్మినాయుడు, రెడ్డీస్ ఫౌండేషన్ డిప్యూటీ మేనేజర్**